జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 8 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4

## ఖమ్మం వచ్చిన లలిత జ్యువెలరీ ఎండి కిరణ్ కుమార్



2 లో

# విద్యార్థుల అభ్యాసన స్థాయిలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలి





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రులకు కల్పించాల్సిన మిగతా 2 లో..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**బోధన నాణ్యతపై హెడ్ మాస్టర్‌లు దృష్టి సారించాలి**
**-10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**
**-విద్యలో మనం సాధిస్తున్న విజయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**
**-మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో**
**-10వ తరగతి పరీక్షల సన్నద్ధత,**
**-విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

### రాబోయే ఎన్నికలకు ప్రణాళికతో
# సన్నద్ధంగా ఉండాలి
### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చిన స్థానిక పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుంటూ. శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాల్‌గా మాంకుండా ముందస్తుగా పోలీస్ అధికారులు బందోబస్తుకు రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లు, బూత్‌ల వద్ద పరిస్థితులు, వనరులపై వివరాలు మిగతా 2 లో..

# నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు

**సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి.**

నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు సత్తుపల్లి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నీరుడు నాగేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈరోజులో ప్రకటించిన విజయభేరి ప్రొవిజినల్ ఫలితాలలో విద్యార్థులు ఎంపిక అయినారు. ఈ విధంగా సెలెక్ట్ అవటమే కాకుండా జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో బాలికొన్నతో పాఠశాలను ఉంచటంఅభినందనీయమని పలువురు వారిని అభినందించారు. సెలెక్ట్ అయిన విద్యార్థులుకె. ధనవర్ష, ఎండి.సన, సయ్యద్ మాలిహా, కె. ఫ్రూటీ జెస్విత, టీ. ఉమాశ్రీ,

మిగతా 2 లో..




# మామిడి పూత పిందే దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

### జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి మధుసూదన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32,105 ఎకరాలలో సాగుచేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం తదితర మండలాల నందు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న రకాలు బంగినపల్లి , దశేరి, హిమాయత్, తోతపూరి, రసాలు తదితర రకాలను సాగు చేస్తున్నారు. మిగతా 3 లో..



# విద్యార్థుల అభ్యాసన స్థాయిలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలి

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పిల్లలకు పాఠ్యాంశం సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, సబ్జెక్టు బోధించే అంశంలో ఉపాధ్యాయుల దగ్గర ఏవైనా లోపాలు ఉన్నాయా గమనించి అవసరమైన సలహాలను టీచర్లకు హెడ్ మాస్టర్ లు సూచించాలన్నారు. మార్కులపై మాత్రమే కాకుండా పిల్లలకు ఎంత వరకు అర్థం అవుతుంది, చివరి బెంచ్ విద్యార్థికి కూడా సబ్జెక్టుపై ఆసక్తి కల్పించేలా చేయాలని, టీచర్లకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో పిల్లలతో ఇంటరాక్షన్ ఎక్కువ జరగాలని, పిల్లల ఏకాగ్రత పెంచేలా బోధన చేయాలని అన్నారు. కొంత వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడాలని అన్నారు.

రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అర్హతకు 10వ తరగతి మార్కులే ప్రధానమని, ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్ళినప్పుడు 10వ తరగతి మార్కులను చూస్తారే గాని ధనిక, పేద వర్గాలని చూడరని అన్నారు.

మనమంతా ధృడ సంకల్పంతో, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు.ప్రభుత్వ విద్యారంగం వైభవానికి మనమంతా కలిసి పని చేయాలని, ఒకే రోజు అద్భుతమైన మార్పు సాధ్యం కాకపోయినా పాజిటివ్ డైరెక్షన్ వైపు మనం పని చేయడం ప్రారంభిస్తే కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వ విద్యలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విద్యతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. అమ్మా, నాన్నలతో పాటు పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే అవకాశం గురువుకి దొరుకుతుందని, విద్యార్థులు మంచి విద్యను అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పని చేస్తున్నా మన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకోవాలని, ఉపాధ్యాయుడిగా ఎంత మందిని పిల్లలను ప్రయోజకులుగా చేశామనేది ముఖ్యమని, మన వల్ల ఇంత మంది పిల్లలు ప్రయోజకులు అయ్యారంటే మనకు గర్వంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ఉన్న ఆసక్తులను గమనించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని, పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, నమ్మకంతో సునాయసంగా పరీక్షలు రాసేందుకు కృషి చేయాలని, విద్యార్థుల విద్యా స్థితి గతులను పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు సహకారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే దిశగా, విద్యా వ్యవస్థలో ప్రభుత్వం నూతనంగా కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో మారుతున్న బోధన పద్ధతులు, వస్తున్న ఫలితాలపై ప్రచారం కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసే లాగా చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వచ్చిన లలిత జ్యువెలరీ ఎండి కిరణ్ కుమార్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

డబ్బులు ఊరికే రావు, అనే పదానికి నిదర్శనంగా ఖమ్మంలో జూలేరిని అతి అద్భుతంగా తయారుచేసి ముస్తాబుకు రెడీగా ఉంచిన లలిత జ్యువెలరీ ఎండి కిరణ్ కుమార్ వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన పత్రిక బ్యూరోలు అంతటి శ్రీనివాస్ ప్రజా జ్యోతి, మెట్రో ఈవినింగ్ శీలం వెంకటేశ్వర్ రెడ్డి, స్కై లాండ్ సంతోష్

## రాబోయే ఎన్నికలకు ప్రణాళికతో

# సన్నద్ధంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

సేకరించాలని సూచించారు. సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేటగిరీల్లో పోలింగ్ బూత్‌లను విభజించే మేరకు బందోబస్తుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంబంధిత నేరాల చరిత్ర ఉన్న , రౌడీ షీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఎవరెవరిపై కేసులు ఉన్నాయనే వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా సేకరించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.అదేవిధంగా ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వారా నిందుతులకు శిక్ష పడి నిజమైన బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు , ఏసీపీ వేంకటేశ్, సాంబారాజు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పదేళ్లు రైతులను వంచించి ఇప్పుడు కల్లిబొల్లి మాటలా?

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఖమ్మం రూరల్ ఎదులాపురం మున్సిపాలిటీ,వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ కొండలు,గుట్టలకు ఇస్తేనే రైతు భరోసా ఇచ్చినట్టా?సాగు యోగ్యం కాకున్నా వందల యకరాలకిస్తేనే ఇచినట్టా? 'వరి వేస్తే ఉరే' అన్న మీరా రైతుల గురించి చెప్పేది?నాడు రైతుల నడ్డి విరిచి,ఇప్పుడు ఉద్ధరిస్తామంటే నమ్మేదెవరు?న్యాయంగా దక్కాల్సిన వాళ్ళకు రైతు భరోసా ఇచ్చే తీరుతాం.ప్రభుత్వ నిధులు అర్హులైన వారికే పంచుతాం అని తీవ్ర స్థాయిలో బి ఆర్ ఎస్ పార్టీ వారి పై ధ్వజమెత్తిన సురేష్ నాయక్.నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బి ఆర్ ఎస్ నాయకులను అన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి,ఫిబ్రవరి 07 ,ప్రజా జ్యోతి:**



సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన ప్రవంతి–సాయికుమార్ ల వివాహము శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరావులు పాల్గొని నూతన జంటను ఆశీర్వదించారు. మాణిక్యారం గ్రామం చల్లా వీరయ్య కవిత కుమార్తెలు ఇందు శ్రీ సంజనల ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆదేర్ల ఉపేందర్,తోగర శ్రీను,గణేష్, శ్రీకాంత్,సాగర్,రవి,దూప్ సింగ్,కబీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి)

సయ్యద్ ఖాజా అఫ్రిన్, ఎన్.త్రిశాలిని, కె.గగన గీతిక, కె.నవ్య శ్రీలక్ష్మి, కె.యోగిత శ్రీలక్ష్మి, ఈ.లాస్య, పి.తన్మశ్రీ మొదలగు వారు ఎంపిక అయినారు.వీరందరినీ పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. నేషనల్ స్కాలర్షిప్ లో సెలెక్ట్ అయిన వారికి ప్రతీ సంవత్సరం రు..12000/– చొప్పున నాలుగు సంవత్సరాలు నేషనల్ స్కాలర్షిప్ ఇస్తారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరిట్ స్కాలర్షిప్ ఎంపిక కావడం, ప్రభుత్వం విద్యార్థులకు సౌకర్యాలు అందజేస్తుందని తెలియజేశారు.

# జిల్లా కాంగ్రెస్ నాయకులకు, జిల్లా అనుబంధ సంఘాలకు పిలుపు

**ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్ కె అబ్బాస్ బేగ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**



జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంఅమెరికాలో ఇండియన్స్ వెనక్కు పంపించే విషయంలో అక్కడ ప్రభుత్వం అమానవీయంగా, అన్యాయంగా ప్రవర్తిస్తుంది. వారిని వెనక్కి పంపించే సమయంలో భారతీయుల పట్ల అత్యంత ఇబ్బంది కరంగా ప్రవర్తిస్తుంది. అవమానకరంగా చేస్తున్న అంశాలపై మన కేంద్ర ప్రభుత్వం నిస్సాయత వ్యక్తం చేయడంపట్ల, వారిని కాపాడడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ రేపు నేడు మధ్యాహ్నం 12.00 గంటలకు నిరసన కార్యక్రమం చేపట్టాలని ఏఐసీసీ ఆదేశానుసారం,టీపీసీసీ పిలుపునిచ్చింది. అమెరికా లో ఉన్న భారతీయులను భద్రత తో ఇండియా కు పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమం కలదు. శ్రేణులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు.

# గంగారం చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్ దోమా

**సత్తుపల్లి ఫిబ్రవరి7 ప్రజా జ్యోతి.**



సత్తుపల్లి, వేంసూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మండల పరిధిలోని గంగారంలో గల వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ ను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులు, రిసిప్ట్ బుక్స్ పర్ఫెక్ట్ గా మెయింటైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆదాయం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేసి వ్యవసాయ శాఖను అభివృద్ధి పదంలో ముందు ఉంచాలని తెలియజేశారు.

# నేడు.. జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పర్యటన..

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఖమ్మం: లోక్ సభ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. తొలుత.. నగరంలోని వైరా రోడ్ లో లలిత జ్యువెలరీ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అక్కడికి హాజరవుతారు. అనంతరం జిల్లాలో పలు శుభకార్యాలకు, ప్రైవేటు కార్యక్రమాలకు వెళతారు. సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. అక్కడ ప్రజా ప్రతినిధులను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను కలుసుకుంటారు. సాయంత్రం 6:30 గంటలకు ఖమ్మం అర్బన్ మండలం రఘునాథపాలెం లో వీవీసీ పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకకు హాజరవుతారు. ఈ మేరకు ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన తెలిపారు.

# మామిడి పూత పిందే దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమల అధికారి ఎం.వి మధుసూదన్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32,105 ఎకరాలలో సాగుచేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం తదితర మండలాల నందు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న రకాలు బంగినపల్లి , దశేరి, హిమాయత్, తోతపూరి, రసాలు తదితర రకాలను సాగు చేస్తున్నారు.
ప్రస్తుత పరిస్థితులు, క్రితం పరిస్థితులు దృష్ట్యా రైతులలో మరియు వినియోగదారులలో ఈ మామిడి పండ్ల వినియోగం బాగా పెరిగింది. ఎందుకనగా ఈ మామిడి పండ్లలో విలువైన పోషకాలతో పాటు ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థం కలదు. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి కరోనా తో పాటు ఇతర వ్యాధులను వినియోగదారుల శరీరం తట్టుకుంటాయి. ప్రస్తుతం మామిడి పూత నుండి పిందె దశలో ఉన్నది. ఈ సమయములో ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ తెలిపారు. పూత నుండి పిందె కట్టే దశలో ఉన్నటువంటి తోటలలో నీటి యాజమాన్యం చాలా కీలకం నీటిని తక్కువ మోతాదులో ఇవ్వాలి ఎక్కువ ఇచ్చినట్లయితే తామర పురుగు తేనెమంచు పురుగు బూడిద రోగం సమస్యలు పెరుగుతాయి. 8-15 రోజుల వ్యవధిలో భూములను పట్టి ఇచ్చుకోవాలి.భూమిలో తేమ ఎక్కువ ఉన్నప్పుడు మామిడి తోటలో గడ్డి దోమ ఎక్కువగా ఉంటుంది దీనివలన ఎలాంటి హాని లేదు. ఈ సమయంలో ప్రధానంగా నాలుగు రకాల సమస్యలు ఉంటాయి.నిక్కుడు పురుగు ( సెమీ లూపర్). తేనె మంచు పురుగు, తామర, బూడిద రోగం, పక్షి కన్ను తెగులు, వీటి నివారణకు 500 లీటర్ల నీటిలో ఇమిడక్లోప్రిడ్ ఫిప్రోనేల్ (పోలీసు %వి%)ఏ100 గ్రాములుంఏమమెక్టిన్ బెంజోయేట్ ఏ250 గ్రాములుంమారినోఏ1 లీటరుం బోరన్20ఏ500 గ్రాములుంహెక్సకోణజోలుఏ1 లీటరు. కలిపి చెట్టు అంతా తడిచే విధంగా ఒక్క పిచికారి చేసుకున్నట్లయితే అన్ని రకాల తెగుళ్లు,పురుగుల బెడద తగ్గుతుంది దీనితోపాటు మంచి పిందకట్టు కూడా ఉంటుంది.
పిందెలు రాలకుండా నీటి తడులు
మామిడిలో ఏర్పడిన పిందెలు రాలిపోవడం పెద్ద సమస్య. నీటి ఎద్దడి, హార్మోనులు మరియు పోషక లోపాలవల్ల ఇలా జరుగుతాయి. పిందెలు ఏర్పడే దశలో మరియు తిరిగి 15-20 రోజుల వ్యవధిలో నీటి అవకాశమున్న చోట్ల చెట్లకు 2-3 నీటి తడులివ్వడం మంచి ఫలితాలిస్తాయి. దీనివలన పిందెలు రాలడం తగ్గడమే కాకుండా కాయలు పెద్ద సైజులో నాణ్యంగా ఉంటాయి. కాయలకు మంచి ధర వస్తుంది. నీటి సౌకర్యం లేనిచోట చెట్లకు నీటిని ట్యాంకర్లతో తోలినా ఖర్చుకు మించి ఆదాయం వస్తుంది.
నాణ్యమైన కాయల కోసం ఎరువుల వాడకం
మామిడిలో పిందెలు ఏర్పడి పేరిగే దశలో చెట్ల సైజును బట్టి 500-100 గ్రా. యూరియా, 500%-%1000 గ్రా. పోటాష్ ఎరువులను 2 కిలోలవేపపిండితో కలిపి ప్రతి చెట్టుకూ వేసుకోవడం వలన కాయలు పెదసైజులో వచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి.



ఒక సారి చల్లిన మందులను మరోసారి చల్లకండి
చీడలనివారణలో ఉత్తమ ఫలితాలకోసం వీలైనంత వరకు ఒకసారి చల్లిన మందులను మరోసారి చల్లకూడదు. దీన వలన పురుగులు మందులను తట్టుకొనే శక్తి సంపాదించుకునే అవకాశముంది. అందుకే పైన ఒక్కో సమస్యకు ఒకటి కంటే ఎక్కువ మందులు సిఫార్సు చేయడం జరిగింది.సిఫార్సు చేసిన మందులను సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి
అధిక ఖర్చులు పెట్టి మందులను కొని పంటపై చల్లినప్పుడు అవి చల్లినప్పుడు అవి మంచి ఫలితాలు ఇవ్వాలంటే తప్పనసరిగా సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి. ఉపయోగించే మందులను కూడా అధికారులు లేదా నిపుణులు సిఫార్సు మేరకు మందులను అడిగి తీసుకోవాలి. ఇందులో వ్యాపారులప్రమేయం లేకుంటే మంచిది. అధికారులు రైతులు సేవకోసమే పనిచేస్తున్నారనే విషయాన్ని రైతులు గుర్తెరిగి, అధికారులసలహాలు పొందుటకు సంకోచించకూడదు. అవసరమైతే సంబంధిత అధికారులను మరోసారి సంప్రదించి సలహా మేరకు మందులను మార్చుకోవాలిని అన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ విద్యార్థి కి బంగారు పతకం

పాలేరు ఫిబ్రవరి 07 ప్రజా జ్యోతి

ఖమ్మం లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతున్న షేక్ అయేషా బేగం 2020-2024 విద్య సంవత్సరానికి జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జె ఎన్ టి యూ హైదరాబాద్ ) 13 వ స్నాతకోత్సవం సందర్భంగా ప్రకటించిన గోల్డుమెడల్ లో ఎలక్ట్రికల్ విభాగం లో గోల్డ్ మెడల్ సాధించింది.అంతేకాక జె ఎన్ టి యూ స్థాయి లో ఎలక్ట్రికల్ విభాగం లో షేక్ అయేషా బేగం 8.79 గ్రేడింగ్ పాయింట్లతో టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మా విద్యార్థి బంగారు పతకం సాధించడం అనేది మా విద్యా సంస్థలోని మా అధ్యాపక బృందం అత్యున్నత స్థాయిలో బోధించే నైపుణ్యాన్ని సూచిస్తుంది అని, మా అధ్యాపక బృందమ్ తయారు చేసిన మైక్రో షెడ్యూల్ మా విద్యార్థి షేక్ అయేషా బేగం బంగారు పతకం సాధించడంలో ఎంతో ఉపయోగ పడింది అని అన్నారు.కళశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ప్రస్తుతం కోర్ బ్రాంచ్ మసుగడ కోల్పోతున్న తరుణం లో మా కళాశాల ఎలక్ట్రికల్ విభాగంలో విద్యార్థి షేక్ అయేషా బేగం బంగారు పతకం సాధించడం ఎంతో గర్వంగా ఉంది అని అన్నారు.
కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ ఉంచడం ద్వారా సాధారణ విద్యార్థుల ద్వారా కూడా అసాధారణ ఫలితాలు సాధించవచ్చు అని అనడానికి మా కళాశాల విద్యార్థి ఈ బంగారు పతకం సాధించడం నిదర్శనం అని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ మా కళాశాల లో చదివే ప్రతి విద్యార్థి కి థియేరీ సబ్జక్ట్స్ కు సమాంతరంగా ప్రాక్టీకల్స్ కూడా అంతే నేర్పిస్తాము అని, అప్పుడు విద్యార్థి సబ్జెక్టు పై అవగాహన కల్గివుంటాడు అని దానివలన ఉత్తమ ఫలితాలతో పాటు మంచి ఉద్యోగం పొందుతాడు అని , ఇలాంటి పతకాలు సాధించడంలో విద్యార్థి ఎంత కృషి ఉందో అధ్యాపకుల కృషి కూడా అంతే ఉంది అని అన్నారు.కళాశాల డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత పర్యవేక్షనే మా శ్రీ చైతన్య విధానం అని అన్నారు.
కళాశాల ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సి హెచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గమ్యం పై లక్ష్యం ఉంచాలని,మా విద్యార్థి షేక్ అయేషా బేగం మొదటి సంవత్సరము నుంచి ముందు వరుసలో ఉండడంతో ఈరోజు బంగారు పతకం సాధించిందని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మరియు వివిధ విభాగల అధిపతులు డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ చిరంజీవి, శ్రీ కుమార్ షేక్ అయేషా బేగం కి అభినందులు తెలిపారు.




## కోటిలింగాల జాతర సందర్భంగా దుకాణాలకు వేలం పాటలు



కారేపల్లి,ఫిబ్రవరి 07, ప్రజా జ్యోతి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 26వ తేదీ నుండి జరిగే కోటిలింగాల జాతరలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఈనెల 9న వేలంపాటలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కోటిలింగాల జాతర మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మూడు రోజులపాటు ఘనంగా జరగనుంది.ఈ జాతరలో కొబ్బరికాయలు,లడ్డు,కొబ్బరి చిప్పలు,ఇతర వ్యాపారాలు నిర్వహించుకునేందుకు 9వ తేదీ ఉదయం 10 గంటలకు ఆలయంలో వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని,ఆసక్తి ఉన్న వ్యాపారులు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఆదర్శ వివాహం



పెనుబల్లి, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో శుక్రవారం వరుడు బీరవల్లి ప్రశాంత్, వధువు నాగజ్యోతి దంపతుల ఆదర్శ వివాహం జరిగింది. ఈ వివాహన్ని పత్తిపాటి వెంకటేశ్వరరావు, డా. కొచ్చర్ల శ్రీనివాసరావు, మీసాల రామచంద్ర రావు(అడ్వకేట్) లు రాజ్యాంగంపై ప్రమాణంచేయించి అంబేద్కర్ ఫోటో కి పూలదండ వేయించి, మతాలకు, సాంప్రదాయాలకు అతీతంగా వధూ వరులకు దండలు మార్పించి నిరాడంబరంగా స్టేజ్ మ్యారేజ్ చేయడం జరిగింది. వధూవరులు ఇద్దరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందినవారు. వరుడు జార?ండ్ రాష్ట్రంలో విధులు నిర్వహిస్తుండగా వధువు విజయవాడ లో విధులు నిర్వహిస్తున్నారు. అత్యధిక విద్యావంతులైన ఇరువురు ఆదర్శ వివాహానికి సిద్ధపడటం పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, గ్రామస్తులు వందల సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల. నాగేశ్వరరావు

పాలేరు ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు పర్వత కనకయ్య సోదరుడి వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని నూతన వధూవరులు పర్వత గోపి-లావణ్య ను ఆశీర్వదించి,నూతన పట్టు వస్త్రాలు బహుకరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వద్దే నారాయణరావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మండలపాడు లో రోడ్ ప్రమాదం



**పెనుబల్లి, ఫిబ్రవరి 07, (ప్రజాజ్యోతి):**
పెనుబల్లి మండల పరిధిలోని మండలపాడు గ్రామానికి చెందినటువంటి రావిలాల పవన్ సాయి 18 సంవత్సరాలు ని (తండ్రి సాంబశివరావు) డీసీఎం లారీ ఢీ కొట్టింది. పవన్ సాయి తన సోదరిని స్కూల్ బస్సు ఎక్కించి వస్తుండగా ఈ ఘటన జరిగింది. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి గాయపడిన పవన్ సాయిని పెనుబల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించారు. సిహెచ్సిలో ప్రాథమిక వైద్యం అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## తల్లాడ బ్యాంకును సందర్శించిన చైర్మన్ దొండపాటి..



**తల్లాడ, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ జిల్లాకేంద్ర సహకార బ్యాంకును డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకులో ఆయన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అందించే రుణాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీ, బ్యాంకు సిబ్బంది మురళీమోహన్ రావు ఉన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

### దేవాదాయ శాఖ అధికారి సుదర్శన్ ప్రసాద్ తివారి..

**తల్లాడ, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని శుక్రవారం బిజెపి దేవాదాయ శాఖ అధికారి సుదర్శన్ ప్రసాద్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి గుడి నిర్మాణఅభివృద్ధికి సంస్థ నుంచి నిధులు మంజూరు అయ్యే విధంగా చూస్తానని తెలిపారు. సంగీతం శ్రీనివాసరావు, సుదర్శన్ ప్రసాద్ తివారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు, ఉపాధ్యక్షులు సంగీతం సాయిచందు, రాయల రమేష్ పాల్గొన్నారు.



# భాగ్యనగర్ తండాలో పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధు

### మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన ఎమ్మెల్సీ.

**కారేపల్లి,ఫిబ్రవరి 07,ప్రజా జ్యోతి:**
రోడ్డు ప్రమాదంలో గాయాలై,ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సింగరేణి మండల మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్ ను బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తాతా మధు భాగ్యనగర్ తండాలో ఆయన ఇంటి వద్ద శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం భాగ్యనగర్ తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ స్వగృహంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ.. ప్రజలు తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే బాగుంటుందని,అందులోనూ కాంగ్రెస్ నాయకులు కోరుకోవడం గతి తప్పిన పాలనకు నిదర్శమని అన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టిన అన్ని రంగాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రమని తెలపడం కెసిఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనమని అన్నారు.గతంలో తెలంగాణ ప్రాంతం అంటే వెనుకబడిన ప్రాంతమని,కనీస మౌలిక వసతులు లేని ప్రాంతంగా తెలంగాణ రాష్ట్రం ఉన్నప్పటికీ కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక లాంగ్ టర్మ్ విజన్ తోని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే దృక్పథంతో పనిచేశారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా ఈ రోజుకి ప్రభుత్వం ఉందా.. మంత్రుల మధ్య సఖ్యత ఉందా అని,సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై తిరగబడుతున్నారని అన్నారు.రైతుల బాధలు



వర్ణనాతీతమని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అని హడావుడి చేసిన ప్రభుత్వం అందులో కూడా కోతలు విధించిందని దుయ్యబట్టారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ప్రభుత్వం గట్టి పోటీని ఇస్తుందని, మొదటినుంచి పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్లకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, ముత్యాల సత్యనారాయణ,ముత్యాల వెంకటప్పారావు,మాజీ మండల ఉపాద్యాకులు రావూరి శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, దారావత్ మంగీలాల్, కుమార్,శ్రీనివాస్,రాందాస్, బన్సీలాల్,జాల సాంబ తదితరులు పాల్గొన్నారు

# త్యాగానికి ప్రతిరూపం తల్లి రమాబాయి అంబేద్కర్



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రామాబాయి జయంతి వేడుకలను శుక్రవారం మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్, కొమ్ము పూలే ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్, పూలే మాట్లాడుతూత్యాగానికి ప్రతిరూపం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి తల్లి రమాబాయి అని, రమాబాయి 1898 ఫిబ్రవరి 7న మహారాష్ట్రలోని దాబూల్ అనే గ్రామంలో జన్మించారు, తల్లిదండ్రులు చిన్న వయసులోనే మరణించారు. త్యాగశీలి రమాబాయి కి అంబేద్కర్ తో బాల్యంలోనే వివాహం జరిగింది ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా, ఇతరులకు ఆదర్శప్రాయంగా జీవించింది అంబేద్కర్ ఎంత ఎత్తుకు ఎదిగిన తరువాత తన ఉన్నతి లో భాగం కాలేక పోయినది. చివరివరకు కష్టాల కడలిలో సాధారణ జీవితాన్ని గడిపింది. భర్త ఉన్నంతంగా చదివే చదువులో ఎంతో ఆసరాగా నిలిచింది. అంబేద్కర్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం, పోరాడుతున్నప్పుడు, అంబేద్కర్ కి తోడుగా నిలిచిన ఆదర్శమైన మహిళ, త్యాగానికి ప్రతిరూపం, అమ్మతనానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి అంబేద్కర్, ఆమె ఓర్పు, విధేయత, వినమ్రతతో, ప్రపంచ మేధావిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను తీర్చిదిద్దే దాని లో భాగస్వామ్యం అయింది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, పోలేపొంగు వెంకటేశ్వర్లు, కొమ్ము పూలే, పోలేపొంగు రాంగోపాల్,పల్లెల శరత్, కర్ష పుల్లయ్య, పొట్టపింజార రమేష్, గుగ్గిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తుజ్యోతి కళాశాలలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు..

### తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి..

**తల్లాడ, ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి న్యూస్):**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తల్లాడ ఎంపీడీవో చంద్ర మౌళి తెలిపారు. శు క్రవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్నికల ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. తల్లాడ మండలంలోని క్రీస్తుజ్యోతి కళాశాలలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాల కౌంటింగ్ ప్రక్రియ కూడా ఈ కళాశాలలోనే ఉంటాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మండలంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు, ఓటింగ్ కు కావలసిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధికారులు స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట సూపర్ డెంట్ వాణిశ్రీ, మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి :**
తిరుమలయపాలెం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం ఎపిడి ఎండి న్యూరుద్దీన్, ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు, తాసిల్దార్ పివి రామకృష్ణ , చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఏపీడి ఎండి నుయుద్దీన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మండల కేంద్రంలోని స్వశక్తి సంఘం సభ్యురాలు అయిన షేక్ మైబు కి మంజూరు అయినా క్యాంటీన్ ను ప్రారంభించారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్త్రీలు అన్ని విధాలుగా ఆర్థిక అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మహిళా శక్తి టీ క్యాంటీన్ ను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కొట్టె వెంకటేశ్వర్లు, తాసీల్దార్ రామకృష్ణ, సిసి లు బండ్ల నాగేద్వారావు, రేణుక, రవి, జై పాల్, దేవసుందర్ తదితరులు పాల్గొన్నారు.